# కాళిదాసీయా అంబాస్తుతిః-శ్రీపాదుకీయాంధ్రానువాదసమలంకృతా

## -1-

చెటీ భవన్నిఖిల ఖేటీ కదంబవన వాటీషు నాకి పటలీ
కొటీర చారుతర కొటీ మణీకిరణ కొటీ కరంబిత పదా |
పాటీరగంధి కుచశాటీ కవిత్వ పరిపాటీమగాధిప సుతా
ఘోటీఖురాదధిక ధాటీముదార ముఖ వీటీరసేన తనుతామ్ ||

సీ. సురకాంతలందరు సుందరి దరిజేరి -కడిమి పూదోటలో కలిసి పూజ -
జేయగా, సురలెల్ల నాయమ్మపాదాల-మకుటకాంతులజేర్చిమొక్కుచుండ,
హరిచందనాక్తమై యతిపరీమళముతో- వాసితంబగు కుచవల్కలమ్ము
ధరియించి నగజాత, తాంబూలరసమిడి-యశ్వధాటీగతి నధిగమించు

గీ. కవనశక్తి నొసంగును కలిమి తోడ- నాశ్రయించిన భక్తుల కందరకును.
అట్టియంబిక పాదాబ్జమాశ్రయించి- అక్షరార్చనతో ముక్తి నందు కొందు||

* * * * * * * * *

**ద్వైపాయన ప్రభృతి శాపాయుధ త్రిదివ సోపాన ధూళి చరణా**
**పాపాపహా స్వమను జాపానులీన జన తాపాపనోద నిపుణా |**
**నీపాలయా సురభిధూపాలకా దురితకూపా దుదంచయతు మామ్**
**రూపాధికా శిఖరి భూపాల వంశమణి దీపాయితా భగవతీ ||**

సీ. ఏ యంబ పదరజ మీడ్కులౌ ఋషులకు- స్వర్గసోపానమై శాంతినిచ్చు
నేయమ్మ తనమంత్ర మిలలోన జపియించు-భక్తుల పాపాలు బాపి కాచు
సురభిధూపితములై శోభిల్లు నలకల-నేతల్లి సోయగ మినుమడించు
మహి మహీధరవంశ మణిదీపమై దీప్తి-నేమాత తనతండ్రి నీడ్కుజేసె

గీ. అట్టి మునిజన సంసేవ్య అభవురాణి-భక్తమందార భగవతి భవవిదూర
పాపకూపము నందున పడిన నన్ను-నుద్ధరించుత దయతోడ శుద్ధు జేసి.

* * * * * * * * *

యాఽళీభి రాత్మతనురాఽళీలసత్ప్రియక పాళీషు ఖేలతి భవ-
వ్యాళీ నకుల్యసిత చూళీ భరా చరణ ధూళీ లసన్మణిగణా |
యాఽళీ భృతి శ్రవసి తాళీదళం వహతి యాఽళీక శోభి తిలకా
సాఽళీ కరోతు మమ కాళీ మనః స్వపద నాళీక సేవన విధౌ ||

సీ. కాదంబవనిలోన కాళికాంబిక తన- చెలిమికత్తెల నెల్లజేర్చియాడు
సంసార సర్పపు సంహారి నకులియై- నల్లని కురులతో నడచుచుండ
పావనపదధూళి బడయగా ఋషులెల్ల-రహమహమిక తోడ నాశ్రయింప
తాళీదళంబుల దనరచెవ్వాకులు- యళికాన నలరార తిలకశోభ

గీ.అంబ కాళికాంబిక జగదంబ పాద-సేవచేయు భాగ్యమునిచ్చి చెంత చిన్న
భృంగి యగునట్లు మలచి యీ భీరువైన -భక్తుచిత్తము గాచుత భయము బాపి.

* * * * * * * * *

బాలామృతాంశు నిభ ఫాలా మనా గరుణ చేలా నితంబ ఫలకే
కోలాహల క్షపిత కాలాఽమరాఽకుశల కీలాల శోషణ రవిః|
స్థూలాకుచే జలద నీలాకచే కలిత లీలా కదంబ విపినే
శూలాయుధ ప్రణతి శీలా దధాతు హృది శైలాధి రాజ తనయా||

## అనువాద పద్యము

సీ. బాలసుధాంశుని బోలిన నొసటితో- కించిదరుణకాంతి నంచిత కటి-
వస్త్రము బిగియించి వారించు సురబాధ-నాపదాపశ్శోషి యర్కుడగుచు
స్థూలస్తని జలద నీలకచగ నగ-రాజసుత చరించు రాజమౌళి
తోడ లీల కడిమి తోపుల నాశూల-ధారికి ప్రణమిల్లు ధర్మశీల

గీ. అట్టి కాళీమతల్లియా యభవురాణి-గుహగణపతి శివులతోడ గూడి బసను
చేయ సిద్ధపరచిననా చిత్తసౌధ-మందు నిత్యవాసముచేయు నంబ! నిజము.

* * * * * * * * *

**కంబావతీవ సవిడంబా గళేన నవ తుంబాభ వీణ సవిధా**

**బింబాధరా వినత శంబాయుధాది నికురుంబా కదంబవిపినే**

**అంబా కురంగ మదజంబాల రోచి రిహ లంబాలకా దిశతు మే**

**శం బాహులేయ శశి బింబాభి రామ ముఖ సంబాధిత స్తన భరా ॥**

**అనువాద పద్యము**

సీ. **కంబుకంఠియు** నవ తుంబాభ వల్లకి-బింబాధరానమ్ర జంభభేది-

ముఖ్య సురానీక మోదదాత్రి, కడిమితోటచరించు కలికి యామె

షణ్ముఖముఖచంద్ర సంపీడ్య స్తనభార-కస్తూరికామోద కచభరాఢ్య

ఇడుముల బాపుచు నిహపర సుఖముల-నందర భక్తుల కందజేయు

గీ. నట్టికరుణాసముద్రనా యబ్జజాది-పూజ్య నాశ్రితమందార పుణ్యఫలము

నైన యంబిక పాదమునాశ్రయింతు- భయము లేదిక నాకిల భవముదాట.

* * * * * * * * *

దాసాయమాన సుమహాసా కదంబవన వాసా కుసుంభ సుమనో
వాసా విపంచి కృత రాసా విధూత మధు మాసారవింద మధురా |
కాసార సూన తతి భాసాభిరామ తను రాసార శీత కరుణా
నాసా మణి ప్రవర భాసా శివా తిమిర మాసాదయే దుపరతిమ్ ||

## అనువాద పద్యము

సీ. **కింకరీకృత** సుమకేళిహాస కదంబ-వనచారి కౌసుంభవస్త్రధారి
వీణపై రసధునీ విన్యాస మననొప్ప-క్వణనిక్వ ణముజేయు కంబుకంఠి
మధుమాస పద్మపు మాధుర్య గరిమను-ధిక్కరించునుతను దీప్తితోడ
ముక్కెరలోనున్న ముత్తెంపువెలుగుతో నాలోని యజ్ఞాన నాశకర్త్రి

గీ. అట్టి శివుని రాణి యమృతవర్షిణి కాళి - అంతరంగమందు నధివసించి
అద్భుతముగ నిత్యమాన్తరయాగము- ననవరతము జేయ నండ యగుత.

* * * * * * * * *

**న్యంకాకరే వపుషి కంకాళ రక్త పుషి కంకాది పక్షి విషయే**

**త్వం కామనా మయసి కిం కారణం హృదయ పంకారి మేహి గిరిజామ్ |**

**శంకాశిలా నిశిత టంకాయమాన పద సంకాశమాన సుమనో**

**ఝుంకారి భృంగతతి మంకానుపేత శశి సంకాశ వక్త్ర కమలామ్ ||**

## అనువాద పద్యము

సీ. **డెందమా నీకేల** బంధమీ తనువుతో- తనువనిత్యమ్మని తలపవేమి?

కంకాళమిది గిట్టు కంకగృధ్రాదుల-కాహారమని యెంచి యంటవద్దు

సందేహ శిలలకు సమ్మెట యైనది-సురభృంగ ఝుంకార శోభితమ్ము

పాపాలు పోకార్చు పార్వతీపాదాబ్జ-మాశ్రయింపుమది నీ కాలయమ్ము

గీ. అమ్మ యకళంక శశిముఖి యబ్జవదన-కంజ పత్రాక్షి కామాక్షి కల్పవల్లి

కొంగుబంగారమామె నీ కోర్కెలెల్ల- తీర్చి నీకిచ్చు మోక్షము తిరముగాను.

* * * * * * * * *

జంభారి కుంభి పృథు కుంభాపహాసి కుచ సంభావ్య హార లతికా
రంభా కరీంద్ర కర దంభాపహోరుగతి డింభానురంజిత పదా |
శంభా వుదార పరిరంభాంకురత్ పులక దంభానురాగ పిశునా
శం భాసురాభరణ గుంభా సదా దిశతు శుంభాసుర ప్రహరణా ||

## అనువాద పద్యము

సీ. జంభారికుంభీంద్ర కుంభాభ కుచమధ్య-సంశోభి హారాళి చారుగతిని

రంభా కరీంద్ర కర శిశు పాదారుణి-మలమించు మహితోరు మందగమన

శంకరపరిరంభ సంజాత పులకము-సూచింపననురాగ శోభ మిగుల

శుంభాసుర దమని శోభిల్లు నాభరణ-కాంతిసంచయమున శాంతమూర్తి

గీ. అన్ని లోకముల జనుల ననవరతము-సర్వమంగళ యనగాను సాకుచుండు

భద్రకాళి శుభద యామె భక్తతతిని-భయము బాపుచు దాటించు భవజలధిని||

* * * * * * * * *

# -9-

దాక్షాయణీ దనుజ శిక్షా విధౌ వితత దీక్షా మనోహర గుణా
భిక్షాశినో నటన వీక్షా వినోద ముఖి దక్షాధ్వర ప్రహరణా |
వీక్షాం విధేహి మయి దక్షా స్వకీయ జన పక్షా విపక్ష విముఖీ
యక్షేశ సేవిత నిరాక్షేప శక్తి జయ లక్ష్మావధాన కలనా ||

## అనువాద పద్యము

సీ. రాక్షసగణముల శిక్షించు దక్షత -దక్షాధ్వరధ్వంసి ధరగుణాఢ్య

ఆదిభిక్షుని నాట్యమానందముప్పొంగ- వీక్షించు దీక్షతో విస్మయమున

రక్షించు తనవారి శిక్షించు పెఱవారి-సుముఖత విముఖత జూపుచుండి

వీక్షింప రానిదై విజయలక్ష్మిని పొంది-యవదానములనంగ నవతరించు

గీ. యక్షరాజసంసేవ్య!యో దక్ష తనయ!-దీక్ష నిరతము నర్చించు దీనసుతుని

వీక్ష కరుణను వర్షించు వెడదకనుల-నన్ను చూడగ రయమున నగజ రమ్మ||

.......................................................................................

# -10-

వందారు లోక వర సంధాయినీ విమల కుందావదాత రదనా
బృందార బృంద మణి బృందారవింద మకరందాభిషిక్త చరణా |
మందానిలా కలిత మందార దామభి రమందాభిరామ మకుటా
మందాకినీ జవన భిందాన వాచమరవిందాననా దిశతు మే ||

## అనువాద పద్యము

సీ. **వందారు మందార వరదాత్రి కాలిక -కుందకుట్మల**దంత మందహాస
బృందార మణిమౌళి మందారమకరందధారాభిషిక్త పాదారవింద
మందానిలము గూర్చుమందారమాలిక మకుటపుశోభకు మరులు గొలుప
అరవిందసదనము నధివసించిన తల్లి- వాగధీశ్వరి భక్తవరద వాణి

గీ. హంసవాహన హంసార్చ్య యజునిరాణి-వాణి వీణాపాణి సుశ్రోణి వాగ్విధాత్రి
మహిత మందాకినీ ధాటి నతిగమించు-సరస వాగ్ధాటి నిచ్చుత శారదాంబ||

* * * * * * * * *

# -11-

**యత్రా శయో లగతి తత్రాగజా భవతు కుత్రాపి నిస్తుల శుకా**

**సుత్రామ కాల ముఖ సత్రాసక ప్రకర సుత్రాణ కారి చరణా|**

**ఛత్రానిలాతిరయ పత్త్రాభిరామ గుణ మిత్రామరీ సమ వధూః**

**కు త్రాసహీన మణి చిత్రాకృతి స్ఫురిత పుత్రాది దాన నిపుణా||**

**అనువాద పద్యము**

**సీ. దేవేంద్ర యమముఖ్య దేవతాగణముల-భయమును బాపెడి పాదయుగళి**

**ఛత్రానిలముచేత** పత్రపు వేగము పెరుగగ జవముతో నరుగుచుండ

అందచందములందు నమరకాంతలమించు -చెలిమికత్తెలు కూడి సేవచేయ

రతనంబులను పోలి రాజిల్లుసుతులను-సర్వసంపదలన ఖర్వమొసగు

గీ. నట్టి యంబిక నగజాత యభయమిడుచు-పాటిలేనట్టి ముంజేతి పలుకు చిలుక

తోడ తలపుల నెదలోన తోడుగాగ- నధివసించుత ననుగావ ననవరతము||

* * * * * * * * *

# -12-

కూలాతిగామి భయ తూలావళిజ్వలనకీలా నిజస్తుతి విధా
కోలాహలక్షపిత కాలామరీ కుశల కీలాల పోషణ రతా |
స్థూలాకుచే జలద నీలాకచే కలిత లీలా కదంబ విపినే
శూలాయుధ ప్రణతి శీలా విభాతు హృది శైలాధిరాజ తనయా ||

## అనువాద పద్యము

సీ. **తుదిలేని భయపాప తూలరాశులనెల్ల**-అంతమొందించెడి యగ్నికీల
ఇడుముల కాకతో కడువెతలందెడి-సురసుందరులకెల్ల శుభదజలము
వర్షించు శ్రావణ వారిద మాయమ్మ-నీలమేఘశ్యామ నీలవేణి
వక్షోజ భరనమ్ర వంగియు లీలగా-కాదంబ వనిలోన కలియ తిరుగు

ఆ.వె. నట్టి కొండపట్టి యభవుని పాదము -పట్టి నతినిజేయు పరమ సాధ్వి
ఆమె శివుని తోడ నధివసించి యెదను- వీడకుండునటుల వేడుకొందు||

* * * * * * * * *

# -13-

ఇంధాన కీర మణిబంధా భవే హృదయబంధా వతీవ రసికా
సంధావతీ భువన సంధారణే ప్యమృత సింధావుదార నిలయా |
గంధానుభావ ముహురంధాలి పీత కచ బంధా సమర్పయతు మే
శంధామ భానుమపి రుంధాన మాశు పద సంధాన మప్యనుగతా ||

## అనువాద పద్యము

**సీ. ముచ్చటైన చిలుక ముంజేతిపై నొప్ప-ప్రేమచేత భవుని ప్రియుని జేసి**

**అమృతసముద్రమే యావాస మయ్యును- భువనసంధారణ కవతరించు**

**గంధానుభవముహు రంధాళి** పదధూళి పచ్చబారిన కచబంధ మొప్ప

ధామానురుద్ధార్క ధామభాసురపద- యాశుగతిశుభము లందజేయు

గీ. అట్టి జగదంబ పార్వతి యాశు కవిత -లల్లగలయట్టి పాటవ మందజేయ

అహమహమికతో పదముల యశ్వధాటి-నాదు వాక్కుల నర్తించె నలువరాణి.

*****